క్లుప్తంగా

పీఏసీఎస్ అధ్యక్షులకు నియామక పత్రాలు



నూతన పీఏసీఎస్ అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేస్తున్న హోమ్ మంత్రి వనిత

కొవ్వూరు: నియోజకవర్గంలో పీఏసీఎస్‌లకు నూతనంగా నియమితులైన అధ్యక్షులకు మంగళవారం రాత్రి కొవ్వూరు క్యాంపు కార్యాలయంలో హోమ్ మంత్రి తానేటి వనిత నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన అధ్యక్షులు మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. నూతన సొసైటీ అధ్యక్షులు అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, ముదునూరి సూర్యనారాయణ, సుంకర సత్యనారాయణ, వేములపల్లి రామారావు, చావా నానిబాబు తదితరులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మల్లిపూడి రాజేష్, పరిమి వెంకట్రావు, ఉప్పులూరి సూరిబాబు, వేండ్ర సూరిబాబులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ



పేదలకు చీరలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ, క్లబ్ సభ్యులు

నిడదవోలు: తిమ్మరాజుపాలెం గ్రామంలో పేదలకు దుస్తులు అందజేశారు. రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం దాత బలగం అప్పారావు ఆర్థిక సాయంతో సమకూర్చిన దుస్తులను మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ చేతుల మీదుగా మహిళలకు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు కీర్తి ఆంజనేయులు, రోటరీ డిస్ట్రిక్ట్ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి గుంటుపల్లి నాగ వెంకటశివకుమార్, క్లబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిడదవోలు: మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో చర్ల సుశీల వృద్ధాశ్రమంలో మంగళవారం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గంగుల వెంకటలక్ష్మి, కౌన్సిలర్లు కొత్తపల్లి సుప్రియ, కామిశెట్టి సత్యనారాయణ, ఎండీ షకీరాబేగం, గోపిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరికి మహానీరాజనం



గోష్పాద క్షేత్రంలో నదికి హారతి ఇస్తున్న పండితులు

కొవ్వూరు: అధిక శ్రావణ మాసం పౌర్ణమి సందర్భంగా కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో గోదావరి నదికి మంగళవారం రాత్రి మహానీరాజనం సమర్పించారు. 214 మాసోత్సవంలో భాగంగా ముందుగా గోదావరి మాతకు విశేష పూజలు నిర్వహించారు. గోదావరి నీరాజన సమితి అధ్యక్షుడు కలిగోట్ల కృష్ణారావు, ఇనగంటి ఉమారామారావు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నల్లజర్ల: రోడ్డుప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు తీవ్ర గాయాలతో ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. నల్లజర్ల ఎస్ఐ నరసింహమూర్తి అందించిన వివరాల ప్రకారం.. తాడేపల్లిగూడెం రూరల్ మండలం నీలాద్రిపురానికి చెందిన నీరుకొండవెంకటేశ్వరావు(61) భార్య శివరాణితో పుల్లలపాడులో తన బావగారు బలుసు సోమరాజు ఇంట్లో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమంలో పాల్గొనేందుకు బైక్‌పై వస్తుండగా నల్లజర్ల శ్రీనివాసా థియేటర్ వద్ద దూబచర్ల నుంచి అచ్చన్నపాలెం వస్తున్న టాటాఏసీ వాహనాన్ని బైక్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో వెంకటేశ్వరావు అక్కడికక్కడే మృతి చెందగా భార్య శివరాణికి గాయాలు కాగ తొలుత నల్లజర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నలుగురి అరెస్టు

దేవరపల్లి: భీమోలులో గత నెల 26న సారి తయారీ స్థావరంపై దేవరపల్లి ఎస్ఈబీ స్టేషన్ సీఐ డి.సుధ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసిన సంఘటన తెలిసిందే. ఈ కేసుల్లో పరారీలో ఉన్న ఆరుగురు నిందితులు సోమవారం అరెస్టు చేశారు. నింధితులను కొవ్వూరు కోర్టుకు హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు ఆమె తెలిపారు.

విద్యుత్ కోత లేకుండా చూడాలి

చాగల్లు: విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వాలని కోరుతూ స్థానిక సబ్‌స్టేషన్ పరిధిలో రైతులు మంగళవారం నిరసన తెలిపారు. రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ గత పది రోజులుగా బ్రేక్‌డౌన్ పేరిట తరచూ కరెంట్ కోత విధిస్తున్నారన్నారు. దీనివల్ల పంటపొలాలకు సక్రమంగా సాగునీరందక ఇబ్బంది పడుతున్నామన్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని తమ పంటపొలాలకు విద్యుత్ సరఫరాలో కోతలు లేకుండా చూడాలన్నారు. రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

తగ్గుతున్న వరద

- తేరుకుంటున్న పంటలు
- దెబ్బతిన్న కూరగాయలు, ఆకుకూరలు

పెరవలి: గోదావరి వరద తగ్గుముఖం పట్టింది. వరదనీరు తగ్గడంతో పంటలు ముంపు నుంచి తేరుకుంటున్నాయి. పూర్తిగా మునిగిన పంటలు పాడైపోగా సగానికి మునిగిన కొబ్బరి, పామాయిల్, కోకో పంటలు కొంత వరకు నష్టం నుంచి గట్టెక్కిచవచ్చని రైతులు భావిస్తున్నారు. మండలంలో లంక పంటలు 3 వేల ఎకరాలు ఉండగా వీటిలో పూర్తిగా 1224 ఎకరాలు నీటమునిగాయని అధికారులు అంచనా వేశారు. ఇందులో కూరగాయల పంటలు, ఆకుకూరలు, అరటి, కంద, పసుపు, మొక్కజొన్న, నువ్వు, మినుము, బొప్పాయి, జామ పంటలు పూర్తిగా నాశనమయ్యాయి. లంకలో పూర్తిగా నీరు తగ్గిన తరువాత పంట నష్టం అంచనా



ఖండవల్లి వద్ద తేలిన కంద తోట

వేస్తామని అధికారులు చెబుతున్నారు. ధవళేశ్వరం వద్ద ఇంకా వరద ప్రవాహం 14 లక్షల క్యూసెక్కుల నీటిని వదలడంతో దిగువ లంకలు పూర్తిగా నీటిలో మునిగి ఉన్నాయి. పై లంకలు ఇప్పుడిప్పుడే తేలడంతో ఉద్యాన పంటలకు పెద్దగా నష్టం వాటిల్లలేదని ఉద్యానవన అధికారి శ్రీనివాస్ తెలిపారు.

తేరుకున్న గోష్పాదక్షేత్రం



కొవ్వూరు గోష్పాదక్షేత్రంలో రోడ్లపై పేరుకుపోయిన బురద, ఒండ్రు మట్టి

కొవ్వూరు: గడచిన మూడు రోజుల నుంచి వరద ముంపులో ఉన్న గోష్పాదక్షేత్రం తేరుకుంది. వరద తీవ్రత తగ్గడంతో రోడ్లపై బురద పేరుకుపోయింది. షిరిడి సాయి ఆలయ ప్రాంగణంలో రెండు అడుగుల మేరకు ఓండ్రు మేటలు చేసింది. కొవ్వూరు, తాళ్లపూడి, నిడద వోలు,పెరవలి మండలాల్లో లంక భూములు వరద ముంపు నుంచి బయట పడ్డాయి. వరద తీవ్రత తగ్గడంతో మద్దూరు హైస్కూలులో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరం మంగళవారం ఉదయంతో ముగిసింది. బాధితులకు టిఫెన్లు పెట్టిన తర్వత శిబిరం మూసివేశాని తహసీల్దార్ బి.నాగరాజు నాయక్ తెలిపారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమ పాలన

- హోమ్ మంత్రి తానేటి వనిత
- పట్టణంలో 10వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం

కొవ్వూరు: అన్నీ వర్గాలకు మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనను ఆశీర్వదించాలని రాష్ట్ర హోమ్ మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం పట్టణంలో 10వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఆయా కుటుంబాలకు వివరించారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పథకాలు అందజేస్తున్న సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని కోరారు. స్థానిక వార్డు కౌన్సిలర్ బత్తి నాగరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బావన రత్నకుమా



పదో వార్డులో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న హోమ్ మంత్రి తానేటి వనిత

రి, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైస్ చైర్‌పర్సన్‌లు మన్నె పద్మ, గండ్రోతు అంజనీ దేవి, మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామారావు, జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోసిన శ్రీలేఖ, పట్టణ పార్టీ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, గౌరవ అధ్యక్షుడు నగ్గలపాటి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే మండల అభివృద్ధి

- జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య
- మండలం సర్వసభ్య సమావేశం

ఉండ్రాజవరం: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తేనే మండల అభివృద్ధి జరుగుతుందని జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కర రామయ్య అన్నారు. ఉండ్రాజవరం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ పాలాటి యల్లారేశ్వరీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ప్రతిపక్ష పార్టీ సభ్యులు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు తమ సమాచారం ఉండడం లేదని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో గాదిరాజు రామకృష్ణంరాజు మాట్లాడుతూ నాయకులకు, అధికారులకు మధ్య సమన్వయం ఉండాలని, సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. దీనిపై జెడ్పీటీసీ సభ్యుడు భాస్కర రామయ్య మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కుల, మత, పార్టీలకు అతీతంగా పని చేస్తున్నారని, అందరం అదే బాటలో నడవాలన్నారు. గ్రామాల



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు నందిగం భాస్కరరామయ్య

అభివృద్ధికి ఎన్ఆర్‌జీఎస్ నిధుల నుంచి రూ.60 లక్షలు మంజూర్యాయని తెలిపారు. హౌసింగ్ ఏఈ విక్టర్‌బాబు మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీలో 1600 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వ్యవసాయ, పశువైద్య తదితర అధికారులు తమ పరిధిలో అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీలార్ జి.కనకరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు షాజహన్, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ రాంప్రసాద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

బిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పాలివ్వాలి



తల్లిపాలోత్సవాలలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి

నల్లజర్ల: బిడ్డ పుట్టిన గంట లోపే తల్లిపాలు పట్టించాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎస్.వెంకటలక్ష్మి గర్భిణులు, బాలింతలకు సూచించారు. నల్లజర్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వెంటలక్ష్మి మాట్లాడుతూ తల్లి పాల విశిష్టతను వివరిస్తూ పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వడంతో పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో తల్లి పాలు ఇవ్వాలన్నారు. బుధవారం నుంచి తల్లులకు, గర్భిణులకు ఇంటికే ఆహారం అందించే కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శాంతివల్లీ, శివకుమారి, ప్రేమావతి, పుష్పలత, దేవి, తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.

బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం

నిడదవోలు: బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరమని జిల్లా ఏరియా ఆసుపత్రుల కో ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.సనత్ కుమారి పేర్కొన్నారు. తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల ప్రాధాన్యతపై తల్లులకు అవగాహన కల్పించారు. జిల్లాలో ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఏడు వరకూ వారోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో వైద్యులు తాతారావు, ఫైజా, మాధురీ, సురేష్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, తల్లులు పాల్గొన్నారు.

న్యాయమూర్తి సేవలు ప్రశంసనీయం

నిడదవోలు: విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన జడ్జి పి. శ్రీనివాస్ సేవలు ప్రశంసనీయమని నిడదవోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామకష్ణ కొనియాడారు. నిడదవోలు ఫస్ట్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ పదవీ విరమణ సందర్భంగా స్థానిక రోటరీ ఆడిటోరియంలో సోమవారం రాత్రి నిడదవోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెడ్జి శ్రీనివాస్, లీలావతి దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం రెండో ఎడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఎ.కృష్ణప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ములగాల రవికుమార్ మాట్లాడుతూ జడ్జి శ్రీనివాస్ సేవలను కొనియాడారు. కొవ్వూరు డీఎస్పీ వర్మ, నిడదవోలు సీఐ కె.వెంకటేశ్వరరావు, ఎస్సైలు పి.నాగరాజు, రమేష్ న్యాయవాదులు దేవులపల్లి రవిశంకర్, వేమన శ్రీనివాస్, నక్కా వెంకటేశ్వర్లు, ఎస్వీవీ సూర్యనారాయణ, మెహబూబ్, సర్దే కాశీ విశ్వేశ్వరరావు, ఊసరపు వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.



జడ్జి శ్రీనివాస్, లీలావతి దంపతులను సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

పల్లెల్లో మెరిగిన 'ఆణిముత్యాలు'



గోపాలపురం జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే తలారి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- విద్యార్థులకు నగదు, ప్రశంసా పత్రాలు అందజేత

గోపాలపురం: పల్లెల్లో ప్రతి విద్యార్థి ఆణిముత్యంలా రాణించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉద్దేశమని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జగనన్న ఆణిముత్యాలు–2023 విద్యా సంవత్సరం విజయాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సత్కరించి ప్రభుత్వం ప్రకటించిన నగదు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి సీఎం జగన్ ఎన్నో పథకాలు అమలు చేశారన్నారు. ప్రతి ఒక్కరూ విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే ఆయన కోరికని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులందరూ వచ్చే సంవత్సరం పట్టుదలతో చదివి నూటికి నూరుశాతం మార్కులు తెచ్చుకొని ఆణిముత్యాల అవార్డులు అందుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోనూ జిల్లా, మండల స్థాయిలో ఆణిముత్యాల అవార్డులు సాధించిన 69 మంది విద్యార్థులకు ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.15వేలు, ద్వితీయ స్థానానికి రూ.10వేలు, తృతీయ స్థానానికి రూ.5వేల నగదుతోపాటు పతకాలు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీలు వుండవల్లి సత్యనారాయణ, కేవీకే దుర్గారావు, బంక అప్పారావు, జెడ్పీటీసీలు కాకులపాటిలలిత, పొట్టి స్వర్ణలత దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌లకు త్రీమెన్ కమిటీల నియామకం

కొవ్వూరు: నియోజకవర్గంలో ఆరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నూతన త్రీమెన్ కమిటీలను ఏర్పాటు చేస్తూ సహకార ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణంలో శ్రీరామ సొసైటీకి 15వ వార్డు కౌన్సిలర్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర చైర్‌పర్సన్‌గా, బోడపాటి హనుమంతరావు, గోశాల శ్రీనివాసరావు పర్సర్లుగా నియమితులయ్యారు. పశివేదల ఎల్‌పీసీఎస్‌కి వేములపల్లి రామారావు చైర్‌పర్సన్‌గా, కరుటూరి రాంబాబు, దాసరి వెంకట్రాయుడు పర్సన్లగా నియమితులయ్యారు. దొమ్మేరు పీఏసీఎస్‌కి క్వారీ క్రషర్స్ అసోసియేషన్ నాయకుడు ముదునూరి సూర్యనారాయణరాజు చైర్ పర్సన్‌గా, వాడవెల్లి సత్య చంద్రశేఖర్, పసలపూడి భూషణం పర్సన్లగా ఎంపికయ్యారు. కాపవరం పీఏసీఎస్‌కి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ చైర్ పర్సన్‌గా, కంచుమర్తి బాల శంకరం పంతులు, వెంపాటి సత్యనారాయణలు మెంబర్లుగా నియమితులయ్యారు. ఆరికిరేవుల గ్రా మానికి అదే గ్రామానికి చెందిన చావా పేర్రాజు (నానిబాబు) చైర్ పర్సన్‌గా, ఈలి అరవలరాజు, నెట్టి ధర్మరాజు మెంబర్లుగా నియమితులయ్యారు. చాగల్లు మండలం మార్కొండపాడుకి గనిశెట్టి వీరవెంకట రమణ మూర్తి చైర్‌పర్సన్‌గా, తాడేపల్లి శ్రీనివాసరావు, అంబటి మురళీ మోహన్ సభ్యులుగా నియమితులయ్యారు.

డోర్ టూ డోర్ సర్వేలో 22,557 ఓట్ల గుర్తింపు

కొవ్వూరు: నియోజకవర్గంలో జూలై 31వ తేదీ వరకూ నిర్వహించిన డోర్ టూ డోర్ సర్వేలో 73,056 ఇళ్లకు గాను 9,783 ఇళ్లను సర్వే చేసి 22,557 ఓట్లను గుర్తించామని ఆర్డీవో, ఎన్నికల నమోదు అధికారి ఎస్.మల్లిబాబు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగా 213 ఓట్లను, డూప్లికేట్ ఓట్లు 45, మరణించిన వారి ఓట్లు 82, శాశ్వతంగా గ్రామంతారం వెళ్లిన వారు 108 మంది, తొలగింపునకు 235 ఓట్లు, తప్పులు గుర్తించి సవరణకు 1,706, చిరునామా మార్పుకి 213 మందిని గుర్తించినట్టు ఆర్డీవో ప్రకటించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు 2008 ఓట్లపై అభ్యంతరాలు వ్యక్తం చేశారన్నారు. వీటిలో చాగల్లు మండలంలో 144, తాళ్లపూడిలో 323, కొవ్వూరు మండలంలో 1,541గా గుర్తించామన్నారు. వీటిలో 792 ఓట్లను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. అందులో 623 వాస్తవంగాను, 169 అవాస్తవ అభ్యంతరాలుగా గుర్తించి అవసరమైన చోట్ల ఫారం -7, 8లు దాఖలు చేయించామన్నారు. ఈ నెల 21వరకూ నిర్వహించే డోర్ టూ డోర్ సర్వేకు ప్రజలు, నాయకులు సహకరించాలని కోరారు.

చాగల్లు: ఓటర్ల సర్వే పక్కగా జరుగుతోందని తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి తెలిపారు. మండలంలో చాగల్లు, ఊనగట్ల, చిక్కాల, మార్కొండపాడు, చంద్రవరం, మల్లవరం తదితర గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లిన బీఎల్ఓలు ఓటర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు గ్రామాల్లో సర్వే తీరును మంగళవారం తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి పరిశీలించి, సక్రమంగా ఓటరు జాబితా తయారు చేయాలని బీఎల్‌వోలకు సూచించారు.

సంక్షిప్తంగా

మానవత సంస్థకు రూ.లక్ష విరాళం

తాళ్లపూడి: మండల మానవత స్వచ్ఛంద సంస్థకు తాళ్లపూడికి చెందిన మానవత సంస్థ గౌరవాధ్యక్షుడు సింహాద్రి జనార్దన రావు రూ.లక్ష అందజేశారు. తాళ్లపూడిలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో మానవత సంస్థ సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు అధ్యక్షుడు సాయన సుబ్బారావుకు ఆయన ఈ మొత్తాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మానవత సభ్యులు హనుమంతరాలు, ఎ సురేష్, పి దుర్గాప్రసాద్, సనపల రాజశేఖర్, తిగిరిపల్లి దోసాలు తదితరులు పాల్గొన్నారు.

పేకాడుతున్న 18 మందికి జైలు

నిడదవోలు రూరల్: మండలంలోని మూడు చోట్ల పేకాట ఆడుతున్న 18మందిని అరెస్టు చేసి నిడదవోలు కోర్టులో హాజరు పరచగా 48 గంటలు సాధారణ జైలుతో పాటు ఒక్కొక్కరికి రూ.300 జరిమానా విధించినట్లు సమిశ్రగూడెం ఎస్సై షేక్ సుభానీ మంగళవారం తెలిపారు. తాడిమళ్ల, సూరాపురం, రావిమెట్ల పరిధిలో పేకాట ఆడుతుండగా వీరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్టు ఎస్సై పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కొవ్వూరు: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వైద్య విధాన పరిషత్‌లోపి జిల్లాలో 29 ఆసుపత్రుల్లో పని చేస్తున్న వైద్య సిబ్బంది జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ ఎస్.సనత్‌కుమారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆసపత్రులకు సంబంధించిన కార్యాలయాల్లో సిబ్బంది పనితీరుని సమీక్షించాలని సూచించారు. బకాయి బిల్లులు చెల్లించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏపీ ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ఎంప్లాయిస్, ప్రొఫెనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రవికుమార్, విజయలక్ష్మి అసిస్టెంట్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్), అసిస్టెంట్ ఫైనాన్స్ ఆఫీసర్ సీహెచ్ రామకృష్ణంరాజు,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సంఘం తరుపున పి.రవికుమార్,రాష్ట్ర కార్యదర్శి ఏ.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పేపర్స్ డే

కొవ్వూరు: ప్రపంచ పేపర్స్ డే సందర్భంగా కొవ్వూరు సంస్కృత పాఠశాలలో మన్యం బుల్లిబాబు ఆధ్వర్యంలో మంగళవారం పేపర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు పేపర్ వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లును అందజేశారు. రిటైర్డు ఉద్యోగి పెనుమాక జయరాజు, హెచ్ఎం గోవర్ధన శ్రీనివాసమూర్తి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాస్టర్ల శాంతి ర్యాలీ

దేవరపల్లి: మణిపూర్‌లో జరిగిన హింసాకాండకు నిరసనగా దేవరపల్లి మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం యర్నగూడెంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గం పాస్టర్స్ ఫెలోషిప్ చైర్మన్ షేక్ గఫూర్, మండల అధ్యక్షులు ఇర్లపాటి డేవిడ్‌రాజు, కార్యదర్శి శామ్యూల్‌రాజు, కోశాధికారి శేఖర్‌బాబు, ఆర్‌సీఎం చర్చ్ ఫాదర్ దానియేలు పాల్గొన్నారు.

నిడదవోలు రూరల్: సమిశ్రగూడెం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆరోగ్య, ఆశ కార్యకర్తల యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.

సమస్యలపై ఐక్యంగా పోరాడాలి

నిడదవోలు: కార్మికులు తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు ఐక్యంగా పోరాడాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఈమని గ్రీష్మ కుమార్ అన్నారు. పట్టణంలోని ఇందిరానగర్‌లో మంగళవారం అభ్యుదయ పెయింటర్స్, కళాకారుల యూనియన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు నూతంగి రమేష్, యెల్లమిల్లి వరప్రసాద్, రవ్వ సురేష్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక సంక్షేమ మండలిని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ నాయకులు యాదాల ప్రసన్న, విశ్వాస్ రాజ్ కుమార్, చైతన్య జగదీష్, యలగాడ రాజ్ పాల్, అన్నవరం, కార్తీక్, రవి తదితరులు పాల్గొన్నారు.

74.88 శాతం పింఛన్ల పంపిణీ



బ్రాహ్మణగూడెం గ్రామంలో దివ్యాంగుడికి పింఛను అందజేస్తున్న వలంటీర్

చాగల్లు: వలంటీర్లు మంగళవారం తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. ఇళ్ల వద్దకు వెళ్లి లబ్ధిదారులకు నగదును అందించారు. మండలంలోని 18 సచివాలయాల పరిధిలోని అన్ని గ్రామాల్లో వలంటీర్లు పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. చాగల్లులో పింఛన్ల పంపిణీ నిఎంపీడీవో బి.రాంప్రసాద్ పరిశీలించారు. మండలంలో తొలిరోజు 74.88 శాతం పింఛన్ల పంపిణీ జరిగిందని తెలిపారు.

రాజేంద్రప్రసాద్‌కు సన్మానం



జక్కంశెట్టి రాజేంద్ర ప్రసాద్‌కు సన్మానించిన వైఎస్సార్ సీపీ నాయకులు

పెరవలి: శెట్టిబలిజ రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్న జక్కంశెట్టి రాజేంద్రప్రసాద్‌కు మరో పదవి వరించింది. తణుకు నియోజకవర్గ పరిశీలకుడిగా వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుల నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా పెరవలి ఎస్సీ కమ్యూనిటీ హాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం రాజేంద్రప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఆగర్తి వెంకట కృష్ణారావు, పంపన అంజి, ఏడిద సత్యనారాయణ, రెడ్డి రామకృష్ణ, సన్ని, శివరామరాజు, ధనరాజు, మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిని కలిసిన పొగాకు రైతులు

గోపాలపురం: వచ్చే ఏడాది పొగాకు ఉత్పత్తులు పెంచాలంటూ మెట్టప్రాంతంలోని ఎస్ఎల్ఎస్ రైతులు మంగళవారం విజయవాడలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరిని కలిసి వినతిపత్రం అందజేసినట్టు రైతులు అన్నంరెడ్డి సోమరాజు, దుద్దుపూడి హరిబాబు, కె.వాసుదేవరావు, ముళ్లపూడి బాలానందం విలేకరులకు తెలిపారు. ప్రస్తుతం 140 మిలియన్ల పొగాకు ఉత్పత్తికి పొగాకు బోర్డు అనుమతులు ఉన్నాయని వర్జీనియా పొగాకుపై ఆధారపడిన రైతులకు వచ్చే ఏడాది 172 మిలియన్ల పొగాకు ఉత్పత్తికి అనుమతులు మంజూరు చేయాలని కోరారు. పురందేశ్వరి సానుకూలంగా స్పందించి వాణిజ్య శాఖ మంత్రికి సిఫారసు చేస్తామని హామీ ఇచ్చినట్టు రైతులు తెలిపారు. సీటీఆర్ఐ ఎరువులు పెంపకంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.

రోడ్ల నిర్మాణానికి నిధుల మంజూరు

తాళ్లపూడి: వేగేశ్వరపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో సచివాలయానికి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.20లక్షలు నిధులు మంజూరయ్యాయని సర్పంచ్ కొమ్మిరెడ్డి పరసురామారావు తెలిపారు. గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు మంగళవారం శంకుస్థాపన చేశామన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించండి

చాగల్లు: వర్షాకాలంలో గ్రామాల్లోని పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఎంపీడీవో బి.రాంప్రసాద్ మంగళవారం కార్యదర్శులను ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాక్రమంలో పంచాయతీల కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీల్లో బ్లీచింగ్, సున్నం, సోడియం క్లోరైడ్, పినాయిల్ నిల్వ ఉంచాలని సూచించారు.